పూలే ఆశయాలను నెరవేరుస్తున్న సీఎం

- ఎమ్మెల్యే అనిల్‌కుమార్
- పూలేకు ఘన నివాళి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జ్యోతిరావు పూలే ఆశయాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మినీబైపాస్‌లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు ప్రతాప్‌రెడ్డి, వేలూరు మహేష్, ప్రేమ్‌కుమార్, రామకృష్ణ ఆచారి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్బారెడ్డి, ఆప్కాఫ్ చైర్మన్ అనిల్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు(పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈఓ చిరంజీవి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, ఏఓలు షాలెట్, శైలజ, విజయరాణి, వాసు, సుబ్బారావు, పెంచలయ్య, రమేష్‌బాబు, భీమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): నగరంలోని బీజేపీ కార్యాలయం నుంచి మినీ బైపాస్ రోడ్డులోని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ర్యాలీని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్‌యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్, జిల్లా అధ్యక్షుడు ఫణిరాజు, పార్టీ నేతలు మిడతల రమేష్, బాలయ్యగౌడ్, పెంచలప్రసాద్, రాజేశ్వరమ్మ, గిరికుమార్‌గౌడ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): నగరంలోని సమగ్రశిక్ష కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ఏఓ ముజహర్‌బేగ్, ఏఎంఓ సుధీర్‌బాబు, సీఎంఓ పెంచలయ్య, జీసీడీఓ మమత, తదితరులు పాల్గొన్నారు.

- మినీ బైపాస్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఏపీ విద్యార్థి జేఏసీ నేతల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఆదిత్యసాయి, మహిళా సాధికార సమితి నేతలు సంజయ్, సుధాకర్, శ్రీకాంత్, సాయిరామ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(క్రైమ్): సమసమాజ స్థాపన.. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఏపీపీటీడీ జోన్ – 3 ఈడీ ఆదామ్ సాహెబ్ పేర్కొన్నారు. నగరంలోని ఆర్టీసీ ప్రధాన బస్టాండ్‌లో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణాధికారి శేషయ్య, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ చిరంజీవిరావు, పర్సన్నల్ ఆఫీసర్ రమణ, నెల్లూరు ఒకటో డిపో మేనేజర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని విద్యుత్ భవన్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎస్పీడీసీఎల్ జిల్లా ఎస్‌ఈ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్, శేఖర్‌బాబు, వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఏసీ స్టేడియం మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షురాలు భారతి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వేదాయపాళెం): మినీ బైపాస్‌రోడ్డులోని పూలే విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ, బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ముదిరాజ్ మహాసభ నేతలు అనిల్‌కుమార్, వెంకటకృష్ణయ్య, కనకరాజు, గోపాల్, పుష్పరాజ్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

- బీసీ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు, మహిళాధ్యక్షురాలు విజయమ్మ, నేతలు మాల్యాద్రి, వాసు, గోపాల్, రాజు, బీసీ ఎంప్లాయీస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ కార్యాలయంలో..



బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..



బీసీ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో..

- నూర్‌బాషా సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నేతలు ఖాదర్‌బాషా, బాబర్‌జాన్, తదితరులు పాల్గొన్నారు.
- సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం, బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శంకరయ్య, మాధవరాజు, మనోహర్, వెంకట్రావు, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో..



ఆర్టీసీ బస్టాండ్‌లో..



విద్యుత్ భవన్‌లో..



ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో..

ఎంపీ వేమిరెడ్డిని కలిసిన మంత్రి



నెల్లూరు(సెంట్రల్): రాజ్యసభ సభ్యుడు, వైఎసార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(క్రైమ్): ఏపీఎస్పీ మూడో బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ విజయారావును నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

నేత్రపర్వంగా పుష్పయాగం

నెల్లూరు(బృందావనం): ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని కోదండరామస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. పుష్పయాగాన్ని కనులపండువగా నిర్వహించారు. ధ్వజావరోహణ, ఏకాంతసేవను రాత్రి జరిపారు. ఈఓ దర్గయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ రమణకుమార్ పర్యవేక్షించారు.

క్లుప్తంగా

16న జై భారత్ సామాజిక విప్లవ రణభేరి



మాట్లాడుతున్న లోక్‌నాథ్

నెల్లూరు(బారకాసు): జై భారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర సదస్సును విజయవాడలో ఈ నెల 16న నిర్వహించనున్నామని సంస్థ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర నేతలు నాగరాజు, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

మిఠాయిల అందజేత



నెల్లూరు(సెంట్రల్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రబాబు ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. విశ్వభారతి అంధుల పాఠశాలలో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు.

28వ డివిజన్లో ముమ్మర ప్రచారం



నెల్లూరు(సెంట్రల్): నగరంలోని 28వ డివిజన్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మదన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఎంపీ, పార్టీ నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు.

నిత్యావసర సరుకుల వితరణ



నెల్లూరు (అర్బన్): నగరంలోని కిసాన్‌నగర్, రామచంద్రాపురంలో నిరుపేద కుటుంబాలకు బియ్యం బస్తాలు, నిత్యావసర సరుకులను అమ్మా యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. అఖిల్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు రమేష్‌రెడ్డి, హరిత సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టామని ఫౌండేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు తెలిపారు. సభ్యులు వంశీ, శశి, కిరణ్, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



నెల్లూరు(బృందావనం): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నగరంలోని 48వ డివిజన్ కోటమిట్ట మెక్లిన్స్ రోడ్డులో గల ఖతీజా మసీదులో ప్రత్యేక ప్రార్థనలను నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మంగళవారం నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కరిముల్లా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 48వ డివిజన్ ఇన్‌చార్జి సిద్ధిఖ్, తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాల పరిశీలన

బుచ్చిరెడ్డిపాళెం : మండలంలోని చెల్లాయపాళెంలో మంగళవారం నిర్వహించిన పంటకోత ప్రయోగాలను తహసీల్దార్ సుధీర్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ–కేవైసీ, ఈ–క్రాప్ చేయించుకోవాలని సూచించారు. సర్పంచ్ రజనీకాంత్, ఏఓ సురేంద్రరెడ్డి, డీటీ విజయ్, వ్యవసాయ విస్తరణాధికారి కల్యాణి పాల్గొన్నారు.

రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలని వినతి

నెల్లూరు (టౌన్): రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తూ డీఎస్సీ – 98 క్వాలిఫైడ్ టీచర్ల నియామకాలు చేపట్టాలని బీటీఏ వ్యవస్థాపకుడు రమణయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీ గ్లోరీకి వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. అనంతరం కిమ్స్ ఆస్పత్రి ఎదురుగా గల మున్సిపల్ పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. బీటీఏ వ్యవస్థాపకుడు రమణయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, అదనపు కార్యదర్శి ఆదినారాయణ, ఆడిట్ సెక్రటరీ మాల్యాద్రి, రాష్ట్ర కార్యదర్శి రఘు, నేతలు శ్రీనివాసులు, ప్రసాద్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



ఏడీకి వినతిపత్రమిస్తున్న బీటీఏ నేతలు

బీసీలు ఐకమత్యంగా ఉండాలి

నెల్లూరు(వేదాయపాళెం): జిల్లాలో బీసీలు ఐకమత్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని నగరంలోని టౌన్ హాల్ రీడింగ్ రూమ్‌లో బీసీ సంఘ నేతలతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. నేతలు దేవరాల సుబ్రహ్మణ్యం, జనార్దన్‌రాజు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బాలాజీ, ప్రసాద్, అంకయ్య, మస్తాన్‌బాబు, న్యాయవాది శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేయాలి



నెల్లూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేలా పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ ఎస్టీ విభాగ జిల్లా అధ్యక్షుడు రవి పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని 32వ డివిజన్లో గల ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కార్పొరేటర్ అవినాష్‌తో కలిసి మంగళవారం చేపట్టారు. సంక్షేమ పథకాల లబ్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. నేతలు కిషన్, దిలీప్, అజీజ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం నేడు

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ 2023 – 24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించనున్నారు. 2022 – 23కు గానూ సవరించిన బడ్జెట్, 2023 – 24 బడ్జెట్‌ను మేయర్ ప్రవేశపెట్టనున్నారు. గతేడాది మార్చి 30న వార్షిక బడ్జెట్, జూలై 29న సర్వసభ్య సమావేశాలను నిర్వహించారు.

జూదరుల అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): మాగుంట లేఅవుట్ సమీపంలోని డీమార్ట్ ప్రాంతంలో పేకాటాడుతున్న నలుగుర్ని దర్గామిట్ట పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.3,800 నగదు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఓట్లను అక్రమంగా చేర్చేందుకు యత్నం



సమస్యలను ఆరాతీస్తున్న అనిల్‌కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొన్ని విద్యాసంస్థల యజమానులు వేరే నియోజకవర్గాలకు చెందిన ఓటర్లను నగర నియోజకవర్గంలో చేర్చేందుకు యత్నిస్తున్నారని, విద్యాసంస్థల్లో టీచర్లుగా పనిచేసే తమ పార్టీకి చెందిన వారు ఈ విషయాన్ని తనకు తెలియజేశారని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 53వ డివిజన్ పరిధిలోని వారధి సెంటర్, గాంధీ గిరిజన కాలనీ, తదితర ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి వివరించారు. సంక్షేమ పథకాలు అందకపోతే దానికి గల కారణాలను తెలుసుకొని వారికీ వర్తించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఎన్నికల సమయంలోనూ ఓ విద్యాసంస్థ అధినేత ఆయన క్యాంపస్‌లో ఓట్లను చేర్చారని ఆరోపించారు. ప్రస్తుతం ఓటరు కార్డుకు ఆధార్‌ను తప్పనిసరి చేయడంతో వీరి ఆటలు సాగవని, అయినా జాగ్రత్తగా ఉంటామని చెప్పారు. 2019 ఎన్నికలకు సంబంధించిన కేసుల్లో కొందరు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. కార్పొరేటర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి



నెల్లూరు రూరల్: నగరంలోని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.